క్లుప్తంగా

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

నారాయణపేట రూరల్: ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీని తూచా తప్పకుండా అమలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎలాంటి నిబంధనలు లేకుండా రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి షరతులు విధించడం సరికాదన్నారు. 2018 తర్వాత తీసుకున్న రుణం మాఫీ చేస్తామని చెప్పడం సరికాదని, బ్యాంకులో ఉన్న ప్రతి ఒక్క రైతుకు ఏడాదితో సంబంధం లేకుండా అందరికి సాయం చేయాలన్నారు. ఆగస్టు 15లోపు అందరికీ న్యాయం జరిగే విధంగా, రేషన్‌కార్డు నిబంధన సవరించాలని సూచించారు.

వీడ్కోలు సమావేశాలపై ఆంక్షలు సరికాదు

నారాయణపేట రూరల్: ఎంతో కాలంగా ఒక పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీ, పదోన్నతి, పదవీ విరమణ పొందుతున్న సందర్భంలో వారి సేవలకు గుర్తింపుగా చేపట్టే వీడ్కోలు సమావేశాలపై విద్యాశాఖ అధికారులు ఆంక్షలు విధించడం సరికాదని పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నర్సింహారెడ్డి, యాద్గీర్ జనార్దన్‌రెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు. విద్యార్థు లకు, టీచర్లకు మధ్య ఉండే అనుబంధం, ఆప్యాయతలకు ప్రతీకగా సమావేశం చేపట్టడాన్ని, పిల్లల, తోటి టీచర్ల భావవ్యక్తీకరణకు ఆటంకం కల్పించడం సరికాదన్నారు. ఉత్త ర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరారు.

ముదిరాజ్‌లను బీసీ- ఏలోకి మార్చాలి



మద్దూరు: ముదిరాజ్‌లను బీసీ–డి నుంచి బీసీ–ఏలోకి మార్చాలంటూ డిమాండ్ చేస్తూ మంగళవారం మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కొత్తపల్లి తహసీల్దార్ అనిల్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను వెంటనే నేరవేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అధిక జనాభా ఉన్నత మాకు మంత్రి పదవితోపాటు, కార్పొరేషన్ చైర్మన్లు, రాజ్యసభ, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే 50ఏళ్ల నిండిన ప్రతి ముదిరాజ్‌కు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలన్నారు. నాయకులు వంచర్లగోపాల్, నెల్లి రాములు, సాయిలు, ఆశప్ప, నారాయణ శివశంకర్, అనంతయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడికి సన్మానం



మాగనూర్: మండల పరిధిలోని పెగడబండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎంగా విధులు నిర్వహిస్తున్న నరేందర్ పదోన్నతిపై కృష్ణా మండలం కున్సిలో జెడ్పీ ఉన్నత పాఠశాలకు వెళ్తున్న సందర్భంగా గ్రామస్తులు మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఉప సర్పంచ్ నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. నరేందర్ మారుముల గ్రామమైన పెగడబండకు ఉపాధ్యాయులుగా విచ్చేసి పాఠశాలకు, విద్యార్థులకు ఎనలేని సేవ చేశారని కొనియాడారు. కార్యక్రమంలో గ్రామస్తులు మాజీ ఉపసర్పంచ్ రామిరెడ్డి, నర్సిరెడ్డి, బుచ్చయ్య శెట్టి, రామకృష్ణరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, గోవిందు, గోపాల్, మహదేవ్ పాల్గొన్నారు.

21న ఉపాధ్యాయులకు సన్మానం

నారాయణపేట రూరల్: గురుపౌర్ణిమను పురస్కరించుకుని తపస్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉపాధ్యాయుల సన్మానం ఈ నెల 21న ఏర్పాటుచేసినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శేర్‌కృష్ణారెడ్డి, నర్సింహ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల పీఎస్ హెచ్ఎంలుగా పదోన్నతి పొందిన జిల్లాలోని అందరు ఉపాధ్యాయులను గౌరవిస్తున్న ట్లు తెలిపారు. ఆదివారం ఉదయం జిల్లా కేంద్రంలో జరిగే కార్యక్రమానికి పదోన్నతి పొందిన టీచర్లు హాజరుకావాలని, ఎమ్మెల్యేలు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలకు సన్మానం ఉంటుందన్నారు.

శాకాంబరిదేవిగా దర్శనం

ఆత్మకూర్: ఆషాడ మాసం సందర్భంగా స్థానిక కన్యకాపరమేశ్వరి ఆలయంలో మంగళవారం పూజలు నిర్వహించారు. అమ్మవారిని అన్నిరకాల కూరగాయలతో శాకాంబరిగా అలంకరించా రు. ఉదయం నుంచి సాయంత్రం వరకు లక్ష పుష్పార్చన పూజలు నిర్వహించారు. అనంతరం గోరింటాకు మహోత్సవం నిర్వహించి మహిళలు ఆలయంలో చేతికి గోరింటాకు పెట్టుకున్నారు. అర్చన, వనజ, సంధ్య, సుధారాణి, అనురాధ పాల్గొన్నారు.



మొర ఆలకించరా..!

- ధన్వాడ నుంచి ఇంకా రాని కస్తూర్బా
- ఏడురోజులవుతున్నా ఎదురుచూపులే
- ఆరో తరగతిలో చేరని విద్యార్థులు
- కస్తూర్బా భవనం అప్పగింతపై మరింత ఆలస్యం



కస్తూర్బా పాఠశాల ఎదుట అసంపూర్తిగా వేసిన మొరం

మరికల్: కస్తూర్బా పాఠశాల భవనాన్ని ప్రారంభించి ఏడురోజులు గడుస్తున్నా నేటికి ధన్వాడ నుంచి పస్పులకు మార్చలేదు. కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు ఉన్నతాధికారుల దృష్టికి రావడం లేదా? ఐదేళ్ల నుంచి ధన్వాడ కస్తూర్బా భవనంలో నరకం అనుభవిస్తున్న విద్యార్థుల మొరను ఆలకించే వారే లేకపోవడంతో వారు ఇరుకు గదుల్లో పాఠ్యపుస్తకాలు, దుస్తులు, సామాగ్రిలు పెట్టెలు ఒకే గదిలో పెటుకొని ఇబ్బందులు పడుతున్నా వీరిగోడును ప్రజా ప్రతినిధులు, అధికారులకు కనువిప్పు కలగడం లేదు. ప్రారంభించిన రెండోరోజుల్లో ధన్వాడ నుంచి పస్పులకు మారుస్తామని గొప్పలు చెప్పిన అధికారుల మాట ఎక్కడ పోయిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలు ప్రారంభించి నెలకు పైగా అవుతుంది. కానీ ఇంత వరకు మరికల్ కస్తూర్బా పాఠశాలలో మాత్రం ఆరోతరగతి ప్రవేశాలు జరగలేదు. సీట్లకోసం దరఖాస్తులు చేసుకున్న విద్యార్థులు ఆరోతరగతిలో చేరేందుకు ఎదురుచూస్తున్నారు.

మిగిలిన పనులు చేయకపోవడమే..

నూతన కస్తూర్బా భవనంలో మిగిలిన అసంపూర్తి పనులను కాంట్రాక్టర్ త్వరగా పూర్తి చేయకపోవడంతో విమర్శలకు దారి తీస్తుంది. భవనం ప్రారంభం కాకముందే మరుగుదొడ్లకు సంబంధించిన పైప్‌లైన్, పాఠశాల ఎదుట మొరం వేసేందుకు కస్తూర్బా భవనం చుట్టూ అసంపూర్తిగా ప్రహరీ నిర్మాణం, పాఠశాల భవనం నుంచి నీరువెళ్లడానికి పైపులు, మాన్యువల్స్ నిర్మాణం జరగాలి, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా కస్తూర్బా పాఠశాల భవనం ప్రారంభించిన తర్వాత మాన్యువల్ పనులు చేయబోతే రియల్ ఎస్టేట్ వ్యాపారులు అడ్డుకున్నారని చెబుతున్నారు.

ఆరోతరగతిలో జీరో అడ్మిషన్..

ధన్వాడ కస్తూర్బా పాఠశాలలో సరిపోని తరగతుల కారణంగా ఈ విద్యాసంవత్సరానికి సంబంధించి ఇప్పటివరకు ఆరో తరగతిలో విద్యార్థులను చేర్చుకోలేదు. పస్పుల వద్ద కొత్తభవనం ప్రారంభం తర్వాత అక్కడికి పాఠశాలను తరలించిన తర్వాత ఆరోతరగతి విద్యార్థులను చేర్చుకుంటామని కస్తూర్బా ఉపాధ్యాయులు చెబుతున్నారు. పాఠశాలాలు ప్రారంభమై నెలరోజులు గడుస్తున్నా భవనం సమస్య కారణంగా మరికల్ కస్తూర్బా పాఠశాలలో ఇప్పటివరకు ఆరోతరగతిలో జీరో అడ్మిషన్ ఉంది. దీనికి అంతటి కారణం భవనం ప్రారంభించిన అసంపూర్తి పనులు మిగిలి ఉండటం, కొత్త భవనంలోకి కస్తూర్బాను తరలించకపోవడంతో విద్యార్థులను చేర్చుకోవడం లేదు. దీంతో ఇంటి వద్ద ఉండటంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అసంపూర్తి పనులు చేస్తున్నాం..

కొత్త కస్తూర్బా భవనంలో మిగిలిన అసంపూర్తి పనులు పూర్తి చేయిస్తున్నాం. ఆ పనులు పూర్తి కాగానే ధన్వాడ నుంచి పస్పులకు పాఠశాలను మారుస్తాం.

– రామచందర్, ఈఈ

‘అమ్మమాట.. అంగన్‌వాడీ బాట’



కోస్గిలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు



మరికల్‌లో..

కోస్గి: చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యాబోధనతోపాటు ఇంగ్లిష్ మీడియంలో సైతం బోధన చేస్తున్నామని తల్లిదండ్రులు తమ చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలని కోరుతూ అంగన్‌వాడీ నిర్వాహకులు ‘అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట’ పేరుతో మంగళవారం ర్యాలీలు నిర్వహించారు. ఈ మేరకు.. కోస్గి, గుండుమాల్ మండలాల పరిధిలోని అంగన్‌వాడీ నిర్వాహకులు చిన్నారులు, బాలింతలు, కిషోర బాలికలు, గర్భిణులతో కలిసి నినాదాలు చేస్తూ ఆయా వీధులో ర్యాలీలు చేపట్టారు. ప్రైవేట్‌కు దీటుగా అంగన్‌వాడీ కేంద్రాల్లో సైతం ఎల్‌కేజీ, యూకేజీ చదివిస్తున్నామని, రెండేళ్ల చిన్నారులను విధిగా అంగన్‌వాడీలో చేర్పించాలన్నారు. ఎప్పటికప్పుడు చిన్నారుల ఆరోగ్యాన్ని పరిరక్షిస్తూ పోషకాహారం అందిస్తూ నిత్యం పర్యవేక్షిస్తూ ఆటపాటలతో బోధన కేవలం అంగన్‌వాడీల్లోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ మద్దూర్ ప్రాజెక్టు సూపర్ వైజర్‌లు సరోజ, మాధవి, అంగన్‌వాడీ టీచర్లు చంద్రకళ, ప్రసన్న, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

మరికల్: అమ్మ మాట అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని మంగళవారం అంగన్‌వాడీ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు.. సీడీపీఓ సరోజిని మాట్లాడుతూ.. ఇళ్ల వద్ద ఉన్న చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. సూపర్‌వైజర్ మహేశ్వరీ, పోషణ్ అభియన్ కో–ఆర్డినేటర్ రాజేష్‌కుమార్‌గౌడ్,చంద్రకళ, భారతమ్మ, సుమిత్ర పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

నారాయణపేట రూరల్: ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి సంరక్షించాలని వార్డు కౌన్సిలర్ శ్వేత సత్యాయాదవ్ అన్నారు. పట్టణంలోని శాతావాహన కాలనీలో మంగళవారం 75వ వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో వివిధ చోట్ల మొక్కలు నాటారు. అదేవిధంగా శ్రీ హంసవాహిని, కృష్ణవేణి పాఠశాలల ఆవరణలో గార్డెన్ ఏర్పాటుకు మొక్కలు అందించారు. వివిధ రకాలైన కూరగాయాలు, పండ్ల మొక్కలు వార్డు ప్రజలకు అందించి నాటించారు. అదేవిధంగా స్థలం ఉన్న ప్రతి ఒక్కరికి ఇంటింటికి తిరుగుతూ మొక్కలు పంపిణీ చేశారు. మొక్కలు నాటడం వల్ల కలిగే లాభాలను వివరించారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి అందడటమే కాకుండా సకాలంలో వర్షం కుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ బట్టి ఆంజనేయులుగౌడ్, ఆర్‌పీ అనురాధ, ఉపాధ్యాయులు సుజాత, నమ్రత, సౌజన్య, రేవతి, అఖిల, భారతి పాల్గొన్నారు.



శాతవాహన కాలనీలో మొక్కలు పంపిణీ చేస్తున్న వార్డు కౌన్సిలర్ శ్వేత సత్యాయాదవ్

నేడు ఇమాం పీర్ల సవారి ఉత్సవాలు



ఊట్కూరులో పీర్లను దర్శించుకున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ఊట్కూరు: మండలంలోని మొహర్రం వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. మంగళవారం నవమి సవారి సందర్భంగా వేలాదిమంది భక్తులు పీర్లను దర్శించుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి ప్రత్యేక వాహనాలలో వచ్చి భక్తులు మేకలు, గొర్రెలతో కందూర్లు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మజీద్ చౌరస్తా నుంచి చెక్కెర, దట్టీలను తలపై మోసుకొని పీర్లకు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పోలీసులు, డాగ్ స్క్వాడ్ ప్రత్యేక బృందాలచే గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. అంతకుముందు పగిడిమారిలో సులేమాన్ దర్గాను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దర్శించుకున్నారు. అలాగే మైనార్టీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం స్థానిక పంచ్ మసీదు వద్ద దుఖాణాల సముదాయాన్ని ఆయన ప్రారంభించారు. మైనార్టీ కార్పొరేషన్ ద్వారా మైనార్టీలకు సంక్షేమ పథకాలను చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ నాయకులు దేవరి మల్లప్ప, ఎల్కోటి నారాయణరెడ్డి, బాల్‌రెడ్డి, సూర్యప్రకాష్ రెడ్డి, బసవరాజుగౌడ్, మోహన్‌రెడ్డి, అబ్దుల్‌ఘనీ, బసవరాజుగౌడ్ పాల్గొన్నారు.

మక్తల్: పీర్ల సవారి ఉత్సవాలు మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బుధవారం తెల్లవారుజామున ఈ సవారి ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. మండలంలోని మాద్వార్, లింగంపల్లి, టికులపల్లి, కాచ్‌వార్, తదితర గ్రామాల్లో మంగళవారం సాయంత్రం పీర్లకు భక్తులు నైవేద్య, దట్టీలు, పూల మాలలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. పీర్ల చావిడీల వద్ద అలయ్ ఆటలు, మహిళలు బొడ్డెమ్మల ఆటలతో అలరించారు.

నర్వ: నేడు ఇమాం పీర్ల సవారి ఉత్సవాలు మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బుధవారం తెల్లవారుజామున ఈ సవారి ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం సాయంత్రం పీర్లకు భక్తులు నైవేద్యం, దట్టీలు, పూల మాలలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

చర్యలు తీసుకోవాలి

మక్తల్: పట్టణంలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ సమీపంలో ఉన్న విగ్రహాలను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసినట్లు పోలీసులు మంగళవారం తెలిపారు. సోమవారం తెల్లవారు జామున స్థానిక సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. వ్యాపారి సతీస్‌రెడ్డి పోలీసులకు సమాచారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అక్కడికి చేరుకుని పరిశీలించారు. విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఎస్ఐ భాగ్యలక్ష్మిరెడ్డికి ఆదేశించార

ఓయూ నుంచి డాక్టరేట్ పట్టా పొందిన అనురాధ



మక్తల్: పట్టణంలో బాలుర ఉన్నత పాఠశాల హిందీ బోధిస్తున్న ఉపాధ్యాయురాలు అనురాధకు హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో సంస్కృత సబ్జెక్టులో చేసిన పరిశోధనకు గాను డాక్టర్ మాయదేవి, డాక్టర్ విజయ్ ఆధ్వర్యంలో గౌరవ డాక్టరేట్ పట్టాను పొందారు. మంగళవారం అనురాధకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సన్మానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుపతి, అనిల్‌గౌడ్, గణేష్‌కుమార్, గోపాల్‌రెడ్డి, శివరామరాజు, ఎల్లప్ప, హేమసుందర్, సురేష్, అనిల్ పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక పీర్ల పండుగ



జిల్లాకేంద్రంలో పీర్లకు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు



కోయిల్‌కొండలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: పీర్ల పండుగ మత సామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని వన్‌టౌన్, పాతపాలమూరు వద్ద ఏర్పాటు చేసిన పీర్లకు మంగళవారం రాత్రి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి పండుగలు, పర్వదినాలు నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్.వినోద్‌కుమార్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, స్థానిక నాయకులు జలీల్, అమీర్, ఎల్లంగారి భరత్ తదితరులు పాల్గొన్నారు.

కోయిల్‌కొండ: మండల కేంద్రంలోని ఖిల్లాగుట్టపై మొహర్రం సందర్భంగా బీబీ ఫాతిమాను పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. అంతకుముందు ఆమె జాతరలో గాజులను, స్వీట్లను కొనుగోలు చేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వై.విద్యాసాగర్, మండల అధ్యక్షుడు జి.రవీందర్, సత్యపాల్‌రెడ్డి, జాఫర్, దస్తగిరి, షఫీ తదితరులు పాల్గొన్నారు.

వనమహోత్సవం..

వనమహోత్సవంలో యువత పాల్గొని మొక్కలు నాటాలని ఎమ్మెల్యే పర్ణికారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఎంపీడీఓ కాళప్ప పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలం కాపాడాలి..



అమరచింత: పట్టణంలోని ఐదో వార్డులో ప్రభుత్వ స్థలాన్ని ఓ వ్యక్తి కబ్జా చేసుకొని వాటిని ప్లాట్‌లుగా మార్చేందుకు పాల్పడుతున్నాడని, కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని కాలనీకి చెందిన యువకులు మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్‌కు వినతిపత్రాలు అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 40 ఏళ్ల నుంచి హరిజనవాడకు పరిమితమైన స్థలాన్ని కబ్జాచేసి అమ్ముకునే యత్నం చేయడం ఏమిటని ప్రశ్నించారు. నిరుపేదల అవసరాల కోసం గతంలో కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని కాలనీకి చెందిన కొంతమంది సహకారంతో కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న వ్యక్తిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అరుణ్‌కుమార్, శ్యాం, ప్రకాశం, ఫిరోజ్, సుభాష్, విజయ్, గోపి పాల్గొన్నారు.

కిటకిటలాడిన బస్టాండ్



మద్దూరు బస్టాండ్‌లో బస్సు ఎక్కేందుకు ఎగబడుతున్న మహిళలు

మద్దూరు: మొహర్రం పండుగ సందర్భంగా గ్రామా ల్లో పండగ వాతావరణం నెలకొంది. దీంతో మద్దూరు, దామరగిద్ద, దౌల్తాబాద్ తదితర మండలాల్లో పీర్ల పండుగ సందర్భంగా వివిధ దూరప్రాంతాల నుంచి సొంత ఊళ్లకు వస్తున్న వారితో మద్దూరు బస్టాండ్ కిటకిటలాడుతుంది. దీనికితోడు మహిళలకు ఫ్రీ బస్‌సౌకర్యం ఉండడంతో చాలా మంది మహిళలు పండగ సందర్భంగా బంధువుల ఇళ్ల వస్తుంటారు. దీంతో బస్సులన్ని మహిళలతో కిక్కిరిసిపోతున్నాయి. ఇదే సమయంలో మహబూబ్‌నగర్ నుంచి నిర్ణీత మీదుగా వచ్చే బస్సుల్లో రెండుబస్సులను డిపో అధికారులు తగ్గించడంతో బస్సులకోసం నిరీక్షించాల్సిన పరస్థితి నెలకొంది. ఇదే విషయాన్ని ఆర్టీసీ అధికారుల అడిగితే సమాధానం దాటవేసే ప్రయత్నం చేశారు.

వ్యక్తి అదృశ్యం: కేసు నమోదు

కొత్తకోట రూరల్: పట్టణ కేంద్రంలో ఓ వ్యక్తి అదృశ్యమయ్యాడని కొత్తకోట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయింది. ఎస్ఐ మంజునాథ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కనిమెట్టకు చెందిన కురటి శ్రీనివాసులు (28), భార్య వెన్నెలతో కలిసి కొంతకాలంగా కొత్తకోటలో ఓ అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. శ్రీనివాసులు ప్రైవేట్ ఉద్యోగం చేస్తుండగా.. వెన్నల ఇంట్లోనే ఉంటోంది. ఈనెల 12న శ్రీనివాసులు హైదరాబాద్‌కు వెళ్లి వస్తానని భార్య వెన్నెలకు చెప్పి వెళ్లాడు. నాటి నుంచి నేటి వరకు ఇంటికి రాకపోవడంతో పాటు ఫోన్ స్విచాఫ్‌గా ఉండటంతో అనుమానం వచ్చి బంధువులు, స్నేహితుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. శ్రీనివాసులు అన్న కురటి రామకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

సీజనల్ వ్యాధులతో అప్రమత్తం



డ్రమ్ములోని నిల్వ నీటిని పారబోస్తున్న సిబ్బంది



మనిగిళ్లలో డెంగీ వ్యాధిగ్రస్తుడి ఇంట్లో పిచికారీ చేయిస్తున్న డీఎంఓ శ్రీనివాస్‌జీ

కొత్తకోట రూరల్: వర్షాకాలంలో సీజన్ వ్యాధులు రాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా నివారణ డిప్యూటీ అధికారి శ్రీనివాస్‌జీ అన్నారు. మంగళవారం పెద్దమందడి మండలంలోని మనిగిళ్లలో డెంగీ వ్యాధి పాజిటివ్ కేసు ఇంటిని డీఎంఓ, సిబ్బందితో కలిసి సందర్శించారు. పీహెచ్‌సీలో ఇచ్చిన శాంపిల్స్ ఆధారంగా మనిగిళ్లలో ఓ వ్యక్తికి మలేరియా వచ్చినట్లు గుర్తించి అతడి ఇంటిని వైద్య సిబ్బంది సందర్శించి, పైరేత్రాన్ని పిచికారీ చేయించినట్లు డీఎంఓ తెలిపారు. అంతే కాకుండా వ్యాధి గుర్తించిన వ్యక్తి ఇంటి చుట్టు గల 50ఇళ్లను సందర్శించి తగు జాగ్రత్తలపై అవగాహన కల్పించామన్నారు. సీజన్ వ్యాధులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు నిల్వ నీరు ఉండకుండా చూసుకోవాలన్నారు. జ్వరం వచ్చినట్టు అనిపిస్తే వెంటనే వెళ్లి రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, సూపర్‌వైజర్ ఓంప్రకాష్, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.



క్లాస్ రూంలో పగిలిపోయిన బండలు



విరిగిన కిటికి పక్కన కూర్చున్న విద్యార్థులు

సమస్యల వలయంలో పాఠశాల

ధన్వాడ: తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు అనేక రకాల పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోంది. అందులో భాగంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు శారీరకంగా దృఢంగా ఉండాలనే ఉద్దేశంతో మధ్యాహ్నభోజన సౌకర్యం కల్పించి అందజేస్తోంది. అయితే ఇదాంత ఒక పక్క అయితే విద్యార్థులు చదువును నేర్చుకునే పాఠశాలలు మాత్రం అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగా సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో అనేక సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులకు కుర్చునేందుకు బెంచీలు లేక కిందకూర్చొని చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా పాఠశాలలోని సమస్యల గురించి అధికారులు పట్టించుకోని సమస్యను తీర్చాలని పలువురు కోరుతున్నారు.



స్టోర్ రూమ్‌గా..

మున్సిపల్ కమిషనర్‌కు వినతి

కొత్తకోట: మున్సిపాలిటీలోని వివిధ వార్డుల్లో గడిచిన ఎనిమిది నెలల నుంచి ఎలాంటి అభివృద్ధి చేపట్టడం లేదని, 11వ వార్డు బీజేపీ కౌన్సిలర్ భరత్‌భూషణ్ మంగళవారం మున్సిపల్ కమిషనర్ ఎస్ఎన్ సూర్యకుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. పట్టణంలో ఇంటి, నల్లాలు, షాపుల పన్నుల వసూళ్లపై ఉన్న ధ్యాస ఎందుకు లేదని, కమిషనర్ ప్రత్యేక చొరవ తీసుకుని అభివృద్ధికి పాటు పడాలని కోరారు.